విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 12 ఏప్రిల్ 2026

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు

- వీబీ జీ రాంజీ చట్టంతో రాష్ట్రంపై పెనుభారం
- ఎన్డీయేలో టీడీపీ భాగస్వామిగా ఉండీ ప్రయోజనమేంటి?
- ఉపాధి చట్టం పరిరక్షణకు కలిసికట్టుగా పోరాడుదాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పాదయాత్రకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



బత్తలపల్లి, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. కేంద్రం కొత్తగా తెచ్చిన వీబీ జీ రాంజీ చట్టం వల్ల రాష్ట్రంపై పెద్ద ఎత్తున భారం పడుతుందని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బండ్లపల్లి వరకు చేపట్టి పాదయాత్రకు వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లి క్రాస్ వద్ద సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యను అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, కళ్యాణదుర్గం, ధర్మవరం నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, అనంతపురం మాజీ మేయర్ వసీం, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి తదితరులు కలిసి సంఘీభావం తెలిపారు. లింగారెడ్డిపల్లి క్రాస్ నుంచి అనంత సాగరం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత సాగరంలో ఏర్పాటు చేసిన సభలో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 2004 వరకు దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. ఉమ్మడి ఏపీలో 1995 నుంచి 2004 వరకు ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లకు తాళాలు వేసి కుటుంబాలకు కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారన్నారు. ఇలాంటి తరుణంలో ప్రతి కుటుంబానికి సొంత గ్రామంలోనే వంద రోజులు పని కల్పించేలా 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో బండ్లపల్లిలో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే ఉపాధి హామీ పథకాన్ని ఎన్డీయే ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. గతంలో ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్రం అందించేదని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సిన పరిస్థితి వచ్చిందని, దీని వల్ల రాష్ట్ర ఖజానాపై పెను భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల పని దినాలు కూడా కల్పించలేని పరిస్థితి ఉందన్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2 లక్షల 15 వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని కల్పించారని తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 12 వేల కుటుంబాలకు చొప్పున మాత్రమే 100 రోజుల పని కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ ఎన్డీయేలో భాగస్వామిగా ఉండి కూడా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. హక్కులను హరించేటప్పుడు మౌనంగా ఉండడం సరికాదని, అందరూ కలిసికట్టుగా ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు

## ఘనంగాజ్యోతీరావు పూలే జయంతి



అనంతపురం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో, ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూ లే, 199వ, జయంతి కార్యక్రమం, అనంతపురం నగరంలోని,, స్థానిక జడ్పీ ఆఫీస్ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే,, విగ్రహానికి ఈరోజు ఉదయం 11 గంటలకు,, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు గారి ఆధ్వర్యంలో,, ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది,, మరి ముఖ్యంగా, ఈ కార్యక్రమానికి,, బం తేజ్ గారు,, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు గారు,, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి అంకె కుళ్లాయప్ప గారు,, జిల్లా కోశాధికారి,, హెచ్ నాగమ్మ గారు,, జిల్లా నాయకులు హరిప్రసాద్ గారు మాజీ జిల్లా అధ్యక్షులు తూర్పింటి ఓబులేష్ గారు,, అనంతపురం నియోజకవర్గ ఇన్చార్జ్,, కంచె గోపాల్ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షురాలు కె రత్నమ్మ,, అనంతపురం అసెంబ్లీ అధ్యక్షులు జి జిలోన్ భాష,, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధనూరు నాగరాజు గారు జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు గారు మాట్లాడుతూ,, మహాత్మా జ్యోతిరావు పూలే,, ఈయన 1827, సంవత్సరంలో మహారాష్ట్రలో,, మాలి అనే,, చిన్న వెనుకబడిన కుటుంబంలో జన్మించి,, 1890లో మరణించారని క్రైస్తవ మిషనరీ, పాఠశాలలో, చదువుకున్న మహాత్మ జ్యోతిరావు పూలే,, పీస్ వాల కాలంలో బ్రిటిష్ వారి పాలన వ్యవహారాల్లో బ్రాహ్మణాధిపత్యాన్ని ప్రశ్నించాడు,, శ్రామిక ఆస్పృశ్య కులాల,, దీనావస్థను గమనించి వారి యొక్క పురోభివృద్ధికి కంకణం కొట్టుకున్నాడు మరి ముఖ్యంగా స్త్రీ కి, విద్యను నిరాకరించిన హిందూమత శాస్త్రాలకు భిన్నంగా జ్యోతి బాబు పూలే, తన చదువు రాని సావిత్రిబాయి కి చదువు నేర్పి ఆమె ద్వారా స్త్రీలలో విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని,, మరి ఈ విధంగా అతి చిన్న వెనుకబడిన కుటుంబంలో జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే భారత సమాజానికి, పట్టిన రుగ్మతను, కనిపెట్టి దాని నివారణకు, అంటరాని వెనుకబడిన కులాల స్త్రీల అభివృద్ధికి, వారిలో విద్యాభివృద్ధి చైతన్యం అవసరాన్ని గుర్తించి దాని కై, తన జీవితాన్ని అంకితం చేశారు ఆనాటి సామాజిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ మరెన్నో ఇబ్బందులను, అవమానవులను ఎదుర్కొని పేద వెనుకబడిన అంటరాని కులాల స్త్రీల పక్షాన నిలబడి వారిలో విద్యాభివృద్ధికి చైతన్యం కలిగించడానికి కృషి,, సెల్ఫీ మహోత్ముడయ్యాడు, పూజార్హుడయినాడు భారత సమాజంలో 85% పైబడిన కులాలకు ఆరాధ్యుడైనాడు,, భారతదేశ ప్రయోజనాల,, ప్రాతిపదికగా భారత సమాజ రుగ్మతలకు సరైన చికిత్సను ఆయన సూచించి కొంతమేర సఫలీకృతులైనారు అలాంటి, గొప్ప మహాత్ముని చరిత్రను, స్ఫూర్తిని కింది కులాలకు దక్కకుండా,, స్వార్థ సంకుచిత,, ఈనాటి ప్రభుత్వాలు ఆయనను మరుగుపరిచాయి,, ఈ పాలకవర్గాలు చేస్తున్న కుట్ర కుతంత్రాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలపై జరుగుతున్న దాడులను హత్యాచారాలను ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని మరి ముఖ్యంగా డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారు ఒక్క మాట చెప్పారు,, రాజ్యాధికారం కోసం పోరాడితే మీరు రాజులవుతారు,, ఉపాధి కోసం పోరాడితే,, మీరు ఎప్పుడు కూడా సేవకులుగానే మిగిలిపోతారు, మరి నిర్ణయం మనదే వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు జై భీమ్

## పంచాయతీ ప్రజల యొక్క ఆశీర్వాదం ఎన్నటికీ గుర్తుండిపోతుంది

శింగనమల, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
అఖిల భారత కిసాన్ సభ 90 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా సింగనమల సిపిఐ కార్యాలయం దగ్గర సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు మధు యాదవ్ అధ్యక్షత వహించగా ఏ ఐ కె ఎస్ జెండాను ఎగురవేసి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు
డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,

1936 ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత కిసాన్ సభ స్థాపించినారు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు స్వామి సహజ నంద సరస్వతి తొలి అధ్యక్షుడిగా రైతు బాంధవుడు ప్రొఫెసర్ ఎన్జీరంగా ప్రధాన కార్యదర్శిగా ఆనాడు ఎన్నుకోవడం జరిగింది అయితే రైతాంగ ఉద్యమాల పునాది అంతకుముందే ఆంధ్ర ప్రదేశ్లో 1928 లో గుంటూరంలో ఆంధ్ర రాష్ట్రంలో రైతు సంఘం ఏర్పడి రైతుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేసి భూమిశిస్తూ పెంపు జమిందార్ వ్యవస్థ రైతాంగ అప్పుల పై పెద్ద ఎత్తున పోరాటాలు ప్రారంభమైన చరిత్ర ఆంధ్రప్రదేశ్ కి దక్కు తుంది అందులో భాగంగా అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం లో కూడా పోరాటాలు అప్పటినుండి నేటి వరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి
బ్రిటిష్ కాలం నుండి ఇంతవరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేక పంటలు సరిగా పండక వ్యవసాయంలో అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటుండగా వాటిని అధ్యయనం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని తూట్లు పొడుస్తూ ప్రభుత్వ పాలసీలు రైతులు, కౌలు రైతుల జీవితాలను నట్టేట ముంచుతున్నాయి అందువల్ల ఇండో అమెరికన్ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేయాలి, 55 ఏళ్లు నిండిన రైతులకు కౌలు రైతులకు 10,000 పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి ,స్వామినాథన్ కమిటీ సిఫార్సులు ప్రకారం మద్దతు ధరలు ప్రకటించాలి, వరి క్వింటాలకు 3000గా కేంద్రం



ప్రకటించాలి, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుగా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి రైతులకు కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలి పేద మధ్యతరగతి రైతులకు వ్యవసాయంత్రం పరికరా లను 90% సబ్సిడీపై అందించాలి రైతులకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి, 2013లో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కమిటీ ద్వారా కొనాలి ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి రైతుల కుటుంబాలకు ఇల్లు విద్యా వైద్యం లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో
చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు,రైతు సంఘం సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి ,రూప్ల నాయక్, జయరాం నాయక్, దస్తగిరి, భాష, వెంకటేశు, అనుమప్ప, లక్ష్మయ్య, నారాయణ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన

ధర్మవరం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ధర్మవరం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ఏప్రిల్ 13 మరియు 14 తేదీల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా వివిధ పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు వివరించింది. ఏప్రిల్ 13 సోమవారం ఉదయం 9:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్కె (=ఖ) ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు తాడిమర్రి మండలం, పట్రపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించే బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు. అదేవిధంగా ఏప్రిల్ 14 మంగళవారం ఉదయం 9:00 గంటలకు అంబేద్కర్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పిస్తారు. అనంతరం ఉదయం



10:00 గంటలకు ధర్మవరం మార్కెట్ యార్డ్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్యానెల్లు అందజేస్తారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలిస్తారు. ఈ రెండు రోజుల పర్యటనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రజల సమస్యలు తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది

## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు--సమాలోచన కార్యక్రమంపై సమావేశము

అనంతపురం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
అనంతపురంలోని గుత్తిరోడ్డులో ఉన్న కేటీఆర్ ఫంక్షన్ హాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు--సమాలోచన పేరుతో జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాకే శైలజానాథ్, పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్కుమార్రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి,గోరంట్ల మాధవ్, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, రాయలసీమలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులు పూర్తి చేసి రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతనే అమరావతి అభివృద్ధి గురించి మాట్లాడలాని, అలాగే హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేయవలసిన అవసరం ఉంది వీటి గురించి చంద్రబాబు గారు మాట్లాడకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని



తెలిపారు. ఈ సమావేశానికి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంజునాథ్ యాదవ్, అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు, పీఏసీ, సీఈసీ, ఎస్ఈసీ సభ్యులు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, నగర, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు,మహిళలు, ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

అనంతపురం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
గొప్ప సామాజిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11 మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారని మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని మహిళా విద్య కోసం ముఖ్యంగా అణగారిన వర్గాల బాలికల కోసం పాఠశాలలు స్థాపించడం జరిగిందని భార్య సావిత్రిబాయి పూలే కు విద్యనభ్యసింపజేసి ఆమెను మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, గొప్ప విద్యా ప్రదాత జ్యోతిరావు పూలే అని తెలియజేశారు అలాగే1873లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి అణగారిన వర్గాల వారి హక్కులను సాధించడానికి ఎంతగానో కృషి చేశారని అలాగే గులాం గిరి పుస్తకాన్ని రచించి అందులో సామాజిక అసమానతలను,కుల వ్యవస్థను నిశితంగా



విమర్శించారని తన జీవితాంతం సమాజంలో సమానత్వం కోసం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం సహ ధర్మచారిని సావిత్రిబాయి పూలే తో కలిసి పనిచేశారని అందుకే భారతదేశ సామాజిక చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం నడుచుకోవాలని అప్పుడే మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళి అవుతుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటరత్నం, 108 డిస్టిక్ మేనేజర్ అనిల్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఏప్రిల్ 11(అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. యాడికి గ్రామానికి చెందిన కందికుంట రామకృష్ణ భార్య కీర్తిశేషులు కందికుంట శాంతకుమారి మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు కందికుంట రామకృష్ణ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికుంట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా




కర్నూలు , ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ పాల్గొని మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం స్థానిక బిర్లా గేట్ వద్ద కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహాత్మ పూలే సేవలను స్మరించుకున్నారు.

## భానుడి భగభగలు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

యాడికి, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా ఎండలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఉదయం వేళల నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతుండగా, మధ్యాహ్నానికి వేడి తాకిడి మరింత పెరుగుతోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల అలసట, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, బీపీ మార్పులు, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీరు త్రాగాలని సూచిస్తున్నారు. నీటితో పాటు కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం, గ్లూకోజ్ కలిపిన ద్రవాలు, పండ్లరసాలు తీసుకోవడం ద్వారా శరీరానికి తగిన శక్తి అందుతుందని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, గొడుగు ఉపయోగించాలి. లేత రంగుల, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం ద్వారా వేడి ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. అలాగే బయటకు వెళ్లే సమయంలో వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లడం మంచిదని సూచిస్తున్నారు. పిల్లలను ఎండలో ఎక్కువసేపు ఆడనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. వృద్ధులు తరచూ నీరు త్రాగుతూ విశ్రాంతి తీసుకోవాలి. రైతులు, కూలీలు, నిర్మాణ కార్మికులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకునేలా సమయాల్లో మార్పులు చేసుకోవడం అవసరమని అధికారులు చెబుతున్నారు. ఎండలో ఎక్కువసేపు పనిచేసే వారు తల కప్పుకోవడం, మధ్య మధ్యలో నీరు త్రాగడం తప్పనిసరి. శరీరంలో నీరసం, తలనొప్పి, అధిక చెమటలు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ నిర్లక్ష్యం ప్రమాదకరం జాగ్రత్తే రక్షణ!

## ఆంధ్రప్రదేశ్ హాకీ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా క్రీడాకారులు

ధర్మవరం, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో జరుగనున్న జాతీయస్థాయి అస్మిత జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన ప్రవిత,మధురిమాబాయి, దివ్య,హర్షిత,ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హస్సేన్ అభినందన

శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రజాసేవ చేసిన సర్పంచులకు కనీస గౌరవం కూడా ఇవ్వరా...?




కూడేరు, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సర్పంచులుగా 5 సంవత్సరాలపాటు ప్రజలకు సేవలందించిన వేలాది మంది ప్రజాప్రతినిధులు ఈరోజు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా పదవి ముగిసినట్లు ఒక లేఖ కూడా జారీ చేయలేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా భావిస్తున్నారు. అంతేకాకుండా, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచులకు కనీస గౌరవంగా ఇవ్వాల్సిన "సర్వీస్ కంప్లీషన్ సర్టిఫికెట్" కూడా ఇవ్వకపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.

తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి కీలక బాధ్యతలను నిర్వర్తించిన సర్పంచులు, తమ సేవలకు కనీస గుర్తింపు కూడా దక్కకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యవసర పనుల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం, గతంలో సేవలందించిన సర్పంచుల సేవలను పూర్తిగా విస్మరించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో, సర్పంచులుగా పదవీకాలం పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ అధికారిక ధృవీకరణ పత్రం తక్షణమే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పై గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేసిన స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం కూడా ఇవ్వకపోతే, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు అవమానం" అని మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కమ్మూరు గ్రామ రెవెన్యూ నందు భూముల రీ సర్వే కార్యక్రమం



కూడేరు, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

కమ్మూరు గ్రామమునకు సంబంధించి రీసర్వే కార్యక్రమం సోమవారం 13/04/2026. వ తేదీన 169,172,240,241,245,246,250 సర్వే నంబర్లలో గ్రౌండ్ ట్రుతింగ్ జరగనున్నట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు. ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి రీ సర్వే అధికారులకు హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది.రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు

గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అంద చేయాలి, పట్టాదారు పాసుపుస్తకాలు నకలు,అసైన్మెంట్ డీ. పట్టా నకలు ,భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు ,రెండు ఫోటోలు,

మీ ఆధార్ కార్డు జిరాక్స్,మీ ఫోన్ నెంబర్ ,మీ కులం ధ్రువీకరణ వివరాలు, ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ అయి ఉండి గతంలో ఎన్ ఓ సి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ ఓ సి రాకుంటే ఆర్కైవ్ కాఫీ , ఈ సి(1956 నుండీ 2025) రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి. ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ ధృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వవలెను, రీసర్వ్ డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి 8వ పోషణ పక్వాడ కార్యక్రమ నిర్వహణ




కూడేరు, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

ఉరవకొండ ప్రాజెక్ట్, కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ 1 మరియు 2 అంగన్‌వాడీ కేంద్రాలలో రాష్ట్ర స్థాయి 8వ పోషణ పక్వాడ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ గ్రామ సర్పంచ్ తల్లిదండ్రులు గర్భవతులు మరియు బాలింతలకు జంక్ ఫుడ్ వినియోగం, మితిమీరిన ఉప్పు మరియు నూనె వాడకం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై అవగాహన కల్పించబడింది.

ప్రతి బిడ్డకు 0 నుండి 2 సంవత్సరాల లోపు 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకమని, ఈ దశలోనే 80% మెదడు అభివృద్ధి జరుగుతుందని వివరించారు. చిన్నపిల్లలకు మొబైల్ స్క్రీన్ వినియోగం వల్ల కలిగే మానసిక, శారీరక సమస్యలపై చర్చించబడింది. పౌష్టికాహారం ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల పిల్లల ఎదుగుదలపై కలిగే దుష్ప్రభావాలు, ఊబకాయం, మధుమేహం, ఏకాగ్రత లోపం వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది.

ఫుడ్ స్టాల్ ద్వారా మంచి ఆహారం మరియు జంక్ ఫుడ్ మధ్య తేడాలను వివరించడంతో పాటు, వీడియోల ద్వారా అవగాహన కల్పించి, పిల్లలు, తల్లులు మరియు తండ్రులతో కలిసి ఆహారంపై ఆటల రూపంలో కార్యక్రమాలు నిర్వహించబడినవి. సంప్రదాయ మరియు స్థానిక ఆహారాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా రాగులపాడు-2 కేంద్రంలో ప్రీ-స్కూల్ బాలిక పుట్టినరోజు వేడుకను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రాజెక్టు సిడిపిఓ డా. బి.ఎన్. శ్రీదేవి, సూపర్వైజర్లు సురేఖ, అంగన్‌వాడీ టీచర్లు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరం



యాడికి, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

మైనర్లు వాహనాలు నడపకుండా నియంత్రించేందుకు యాడికి పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 13 మంది మైనర్ల నుంచి వాహనాలను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా యాడికి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మైనర్లు మోటార్‌సైకిళ్లు, కార్లు లేదా ఇతర వాహనాలు నడపడం మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రత, చట్టపరమైన పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు మైనర్లు అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వవద్దని, సరదాగా అయినా డ్రైవింగ్‌కు అనుమతించవద్దని విజ్ఞప్తి చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని గుర్తుచేశారు. పిల్లల మంచి భవిష్యత్తు కోసం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు




## అనారోగ్యంతో కన్నుమూసిన ఈడిగ నాగరాజు



కూడేరు, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రానికి చెందిన ఈడిగ నాగరాజు (48) విఘ్నేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల కొంతకాలంగా ఈడిగ నాగరాజు అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. చికిత్స కోసం నాగరాజు కుటుంబ సభ్యులు వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం లేకపోయింది. నాగరాజు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం రోజున తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దాంతో ఇంటి పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. అన్ని విధాల కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడంతో ప్రభుత్వమే ఆదుకోవాలని భార్య నీలావతి కుటుంబ సభ్యులు కోరారు

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించిన ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ



శింగనమల, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల ప్రతి నివాళులర్పించడం జరిగింది అనంతరం డిపిఆర్సి మీటింగ్ హాల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సమాజంలో బీసీలు విద్యా వ్యాపార పరంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే సమావేశానంతరం అనంతపురం గౌరవ కలెక్టర్ ఓ ఆనంద్ సార్ కలిసి వివిధ బిసి కులాల కార్పొరేషన్ డైరెక్టర్లు అధికారులు ప్రోటోకాల్ అమలుపై క్లుప్తంగా వివరించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మీకు తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించి అధికారులకు ప్రోటోకాల్ అమలుపరిచే విధంగా వెంటనే సర్క్యులర్ జారీస్ చేస్తాను ఆమె ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు కులాల కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు

## పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



కొత్తచెరువు, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)

కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని (స్పాట్ సెంటర్) జిల్లా కలెక్టర్ గారు శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ స్పాట్ కేంద్రంలో ఉపాధ్యాయులకు కల్పించిన తాగునీరు, మరుగుదొడ్లు మరియు ఇతర వసతులపై జిల్లా విద్యాశాఖ అధికారి జి. కృష్ణప్పను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి ఏర్పాట్లపై ఉపాధ్యాయులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోగా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేయాలి. ఎక్కడా ఎటువంటి చిన్న పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా మార్కుల నమోదు చేపట్టాలి.

## ఆదోని బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూలే 200వ జయంతి వేడుకలు

ఆదోని, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోటల్ భీమాస్ రిసెప్షన్ హాల్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పూలే కుల వివక్ష, అంటరానితనం, లింగ అసమానతలపై పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం దేశంలో తొలి పాఠశాలను స్థాపించినట్లు గుర్తు చేశారు.
1873లో అనగారిన వర్గాల కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి సామాజిక సమానత్వానికి కృషి చేశారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా బీ.సీ. సంఘం జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడిన బత్తిన కుబేరనాథ్, నాయి బ్రాహ్మణ సంఘం డైరెక్టర్‌గా ఎంపికైన



ఎస్.సి. రంగస్వామి (చిట్టిబాబు)లను ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో దేవిశెట్టి ప్రకాష్, ధనపురం శేషన్న, కత్తి హనుమంతరావు, షేక్ శావలి, మరియాని చెన్న బసప్ప, బండారి రాజేశ్వ-రరావు, కపటి వీరభద్ర, బి. రాముడు, నల్లారెడ్డి, బెస్త ప్రకాష్, బెస్త దీపక్ కుమార్, పగడాల కిరణ్ కుమార్, దండు అయ్యాలప్ప, బిటి లక్ష్మన్న, కాళీ, అరికేరి మునిస్వామి, పసుపుల శ్రీనివాస్, కందనతి కేశవ్, కల్లుబావి శాంత, నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం


ఆదోని, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా ఉద్యమకారుడుగా సంఘ సేవకుడిగా పూలే భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణ గారిని అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారు మహారాష్ట్రలోని పూణేలోని జబుర్దాలో 1827 ఏప్రిల్ 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించాడు 13 సంవత్సరాల వయసులోనే సావిత్రిబాయి పూలే తో ఆయనకు వివాహం జరిగింది. దేశం అనే దేహానికి శూద్రులు ప్రాణం రక్త నాళాల వంటి వారు అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావు పూలే కులం పేరుతో తరాతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన దళిత బడుగు బలహీన వర్గాల




ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24వ నా సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎన్నో సేవలను అందించి మహాత్మునిగా ఘనత ఎక్కాడు ప్రతి కులానికి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పూలే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించాడు అసమానతలకు విద్య ఉద్యోగ అవకాశాలు లోపించిన వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఆనాడే పోరాడి ముందు చూపు ప్రదర్శించాడు ఏరోజైతే మనిషి బానిసగా మా-రుతాడో ఆరోజునే అతని సద్గుణాల్లో సగభాగం నశిస్తాయి అన్న గ్రీకు మహాకవి హుమరు మాటల స్ఫూర్తితో శూద్ర అతిశూద్ర జాతుల విముక్తి కోసం పూలే జీవితాంతం దృఢంగా పోరాడారు దక్షిణాఫ్రికా జాతీయ ఉద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారత దేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆయనకు సమర్పించాలని నిర్ణయించుకున్న గౌరవ కానుక పూలే రచించిన మహోత్తర గ్రంథం గులాంగిరి నిరంతరం సమ సమాజ స్థాపన కోసం పరితపించిన పూలే దీర్ఘకాలం జబ్బుతో బాధపడుతూ 1890 నవంబర్ 28న కన్నుమూశాడు కుల వివక్షను ఎదిరించి బడుగు వర్గాల హక్కుల కోసం కృషిచేసిన మహనీయులుగా పోలే పేరు చరిత్రలో నిలిచిపోతుందని వారు అన్నారు వారి ఆశయాలను నేటి తరం గుర్తుపెట్టుకుని వారి పోరాటపటమను మనమందరం స్వీకరించాలని కోరడమైనది
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్ కార్యదర్శి శశిధర్ నాయకులు జగన్, మహేష్ ఉమాకాంత్, నరసింహ, వీరేష్ , రాజు , పాల్గొన్నారు

## ఆదోని జిల్లా సాధన 150వ రోజు దీక్షకు భారీ సభ

ఆదోని, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ఆదోని జిల్లా సాధన కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 147వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14న 150వ రోజు దీక్ష సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు.
జేఏసీ నాయకులు పగడాల కోదండ, వైపీ నాగరాజు, బండారి హనుమంతు, సుజ్ఞానమ్మ మాట్లాడుతూ---ఆదోని మరియు పరిసర ఐదు నియోజకవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 150 రోజుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ప్రస్తుతం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో రామకృష్ణ, గాజుల రామాంజనేయులు, సుభాష్ చంద్రబోస్, పి. కుమార్ (ఐఎఫ్‌టియు) పాల్గొన్నారు. 147వ రోజు దీక్షను జేఏసీ నాయకులు ప్రారంభించారు.
జ్యోతిరావు పూలే జయంతి నిర్వహణ,ఈ సందర్భంగా సామాజిక విప్లవ యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
నాయకులు మాట్లాడుతూ---
బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం



పోరాడిన పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆదోని జిల్లా సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అందరూ కలిసే సాధ్యం,అన్ని కులాలు, మతాలు, వర్గాలు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపారులు, మేధావులు కలిసి ప్రజా ఉద్యమాన్ని బలపరచి ఆదోని జిల్లాను సాధించుకోవాలని నేతలు పేర్కొన్నారు.
పాల్గొన్నవారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్, మాజీ మార్కెట్ చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్, క్రిస్టియన్ యూనియన్ అధ్యక్షుడు రెవ. జి. ఆనంద్ రాజు, అలాగే జేఏసీ నాయకులు దాసరి గోవిందు, గుమ్మల బాలస్వామి, దాసరి నరేష్, ఎస్. బాలన్న, పిఎస్. వీరేష్, మాదాసు జగన్, బండారి గిడ్డయ్య, హెబ్బటం రాజు, జిఎస్ దత్తు, ఎం. శాంతరాజు, వీరాంజి, మఠం వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ

ఆదోని, ఏప్రిల్ 11 (అనంత ప్రభ)
ఆదోనిలో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నివాళులు -- మహిళా సాధికారతపై సాయి ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలు
వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదోని పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న జన్మించారని, ఆయన జన్మించి దాదాపు 200 సంవత్సరాలు పూ-ర్తవుతున్నాయని తెలిపారు. ఆ కాలంలో సమాజంలో అంటరానితనం ఎక్కువగా ఉన్నప్పటికీ, తన భార్యకు విద్యాబుద్ధులు నేర్పించి తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా నిలబెట్టారని గుర్తుచేశారు.
స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి వారికి విద్యను అందించడంతో పాటు,



మహిళల సాధికారతకు ఆయన విశేషంగా కృషి చేశారని అన్నారు. అలాగే వితంతు గర్భిణీల కోసం 'బాలహత్య ప్రతిబంధ గృహం' ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచారని తెలిపారు. సమాజంలో చైతన్యం కలిగించేందుకు 'సత్యశోధక సమాజం' వంటి సంస్థలను స్థాపించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా పూలేను అభివర్ణించారు.
ఇలాంటి మహానుభావుల అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు.
ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గంలో సచివాలయాలు, పోలీసు వ్యవస్థ ద్వారా మహిళలకు రక్షణ కల్పించారని అన్నారు.
ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న ఘటనలపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకు మళ్లీ మంచి జరగాలంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందేనని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బి.దేవా, మల్లెల తాయన్న, ఇర్ఫాన్ భాషా, హరి, చిన్న వీరప్ప, కుప్పయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఫయాజ్, ఆర్వి బాబు, ఆర్కే రామకృష్ణ, పరిగెల నారాయణ, శ్రీలక్ష్మి, గాజుల నాగరాజు, శిక్షావలి దానప్ప, సాంబ చంద్రశేఖర్, సోను, టిప్పు, అబ్దుల్, యాసిన్ భాషా, బాబు, ఫక్రుద్దీన్, చంటి, గంగాధర్, మనీ, పూర్ణ నాగరాజ్, వచ్చేరప్ప, నిసార్ భాషా, జమీల్ భాషా, సాయి, చిన్న ఈరన్న, ఆల్వి సాయి, సందీప్, వెంకోబా, బంగారి తదితరులు పాల్గొన్నారు.







## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..



లివర్ ఫెయిల్ అయితే, మన బాడిలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్వీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి. ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి. శ్వాస తీసుకుంటూ వదలండి.

నవాసన..


ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.

AP 4PG 12 - 4- 2026 SUNDAYqxp_Layout 1 12-04-2026 06:38 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com